18-02-2025
మంగళవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక

ప్రభాత
# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 154 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



## ఏపీ నీటి తరలింపును అడ్డుకోవాలి

### సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలి


ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని చెప్పారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్ర మంతటా అన్ని ప్రాంతాల్లో సాగు, తాగునీరు, విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని, వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి జిల్లాల వారిగా అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని పంటలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేశారు.
రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగునీటి విడుదలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని చెప్పారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్ర మంతటా అన్ని ప్రాంతాల్లో సాగు, తాగునీరు, విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని, వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి జిల్లాల వారిగా అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదలపై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లతో వెంటనే సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు

...మిగతాది 2 లో

## ఉత్తరాదిన వరుస భూకంపాలు

✍ జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:



ఉత్తరాదిన వరుస భూకంపాలు సంభవించాయి. సోమవారం తెల్లవారు జామున ఢిల్లీ , పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటు చేసుకోగా, ఆ తర్వాత కొన్ని గంటల వ్యవధి లోనే బీహార్ రాష్ట్రంలో మరోసారి భూకంపం సంభవించింది. మొదట సోమవారం తెల్లవారు జామున 5.35 గంటల సమయంలో ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, గాజియాబాద్, నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్సిఆర్) ప్రాంతాల్లో 4.0 తీవ్రతతో భూకంపం సంభవించింది. ధౌలాకాన్ లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలో మీటర్ల లోతున భూకంపం కేంద్రం ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఢిల్లీలో కొన్ని సెకన్ల పాటు భూమి తీవ్రంగా కంపించడంతోపాటు భారీ శబ్దం వినిపించినట్టు కొందరు చెబుతున్నారు. అపార్టుమెంట్లు, విద్యుత్ స్తంభాలు ఊగిపోయాయని పేర్కొన్నారు. దీంతో ప్రజలు భయాందోళనలతో బయటకు పరుగులు తీశారు. ఢిల్లీలో భూకంపం సంభవించిన గంటల వ్యవధి లోనే బీహార్ రాష్ట్రంలో మరో భూకంపం సంభవించింది. బీహార్ లోని సివాన్ జిల్లాలో సోమవారం

...మిగతాది 2 లో

## మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

### దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత



✍ జయభేరి, న్యూఢిల్లీ :

ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల

...మిగతాది 2 లో



## విడుదలకు అంతా సిద్ధం

✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 17:

తెలంగాణలో నిర్వహించిన గ్రూప్ 2 ఫలితాలను విడుదల చేసేందుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కసరత్తు చేస్తోంది. 783 ఉద్యోగాల భర్తీ కోసం గతేడాది నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పరీక్షల కోసం ఎగ్జామ్‌ను డిసెంబ్ 15, 16 తేదీల్లో నిర్వహించింది. ఆ ఫలితాలను త్వరలోనే విడుదల చేయడానికి ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ పరీక్షల్లో విజయం సాధించేందుకు శక్తివంచన లేకుండా కష్టపడి చదివిన అభ్యర్థులు ఫలితాల కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అలాంటి వారికి త్వరలోనే టీజీపీఎస్సీ గుడ్ న్యూ చెప్పనుంది. ఎంఆర్వో, ఏఎస్వో, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఇలా కీలకమైన ఉద్యోగాల కోసం ప్రభుత్వం నోటిఫికేషనే వేసింది. 783 ఉద్యోగాల కోసం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఉద్యోగాల కోసం 551,855

...మిగతాది 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

✍ జయభేరి, కరీంనగర్:



ముఖ్యమంత్రిగా ఉంటూ ఐఏఎస్ లను ఒక్క తప్పు చేయాలని అంటారా అవినీతి చేయొద్దు. తప్పులు చేయకుండా చూడాల్సిన ముఖ్యమంత్రే దిగజారి మాట్లాడతారా. కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చింది. కుల గణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోంది. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతామంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా? ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు. ముస్లింలను తొలగించి బీసీ జాబితా పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్. నిరుద్యోగులకు 56 వేల నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల బాకీ, ప్రతి విద్యార్థికి 5 లక్షల

...మిగతాది 2 లో




## దమ్ మేరా దమ్




హైదరాబాద్‌లో పబ్‌లు ఎంత గబ్బో మరోసారి బయటపడింది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లోని ఆలివ్ బిస్త్రో పబ్‌లో డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. మాదక ద్రవ్యాలతో దమ్ మారో దమ్ జరుగుతోందంటూ పకడ్బందీ సమాచారం రావడంతో ఆలివ్ బిస్త్రో పబ్‌పై పోలీసులు రెయిడ్ చేశారు. 20 మందికి డ్రగ్ పరీక్షలు చేయగా.. ఒకరికి పాజిటివ్‌గా తేలింది.

మొదటిపేజీ తరువాయి

## దమ్ మేరా దమ్

హైదరాబాద్‌లో పబ్‌లు ఎంత గబ్బో మరోసారి బయటపడింది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లోని ఆలివ్ బిస్ట్రో పబ్‌లో డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. మాదక ద్రవ్యాలతో దమ్ మారో దమ్ జరుగుతోందంటూ పకడ్బందీ సమాచారం రావడంతో ఆలివ్ బిస్ట్రో పబ్‌పై పోలీసులు రెయిడ్ చేశారు. 20 మందికి డ్రగ్ పరీక్షలు చేయగా.. ఒకరికి పాజిటివ్‌గా తేలింది. హైదరాబాద్ లోని కొన్ని పబ్‌లు అరచకానికి అడ్డాగా మారుతున్నాయి. బయటకేమో ఆయుర్వేదిక్ బార్ అంటారు. లోపల మాత్రం అడ్డగోలు పనులు నడుస్తాయి. ఆయుర్వేదం లేదు ఆరోగ్యం లేదు. డ్రగ్స్ ను అడ్డు అదుపు లేకుండా సరఫరా చేస్తూ ఇల్లీగల్ దందా నడుపుతున్నారు. హైదరాబాద్‌లోని అనేక పబ్బుల్లో, రిసార్టుల్లో గుట్టుగా రేవ్ పార్టీలు సాగుతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు చాలా పబ్‌లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. డ్రగ్స్ వినియోగం, అశ్లీల నృత్యాలతో రేవ్ పార్టీలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. హైదరాబాద్‌లోని తొమ్మిది పైగా పబ్బుల్లో మాదక ద్రవ్యాల విక్రయాలు జోరుగా సాగుతున్నట్టుగా గతంలో పోలీసులే అధికారికంగా ప్రకటించారంటే పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్ధం చేసుకోవచ్చు. రాష్ట్ర పోలీసులు కొంత కాలంగా డ్రగ్స్ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించారు. పబ్బులు అభివృద్ధికి చిహ్నమా? లేదంటే వెనకబడుతుందా? ఆధునిక సంస్కృతిని, అభివృద్ధిని అందిపుచ్చుకోవడం ఎంత అవసరమో.. అదే సమయంలో పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి అడ్డుకోవడం కూడా అంతే అవసరం. గంజాయి నుంచి కొకైన్ దాకా రోడ్లపైనే అమ్మకాలు, నిత్య గోవాకు ప్రయాణాలు, యూట్యూబ్‌లో చూసి డ్రగ్స్ తయారు చేసి విక్రయాలు, వాటిని మితిమీరి వాడి యువకులు మృతి చెందడం. ఇప్పుడు హైదరాబాద్ నడిబొడ్డున పబ్బులో డ్రగ్స్ గబ్బు బయటపడింది. అర్ధరాత్రి దాటిన యువతీ యువకులు మత్తులో చిందులేస్తున్న రేవ్ పార్టీలు నిర్వహిస్తున్నారు. తాజాగా జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లోని ఆలివ్ బిస్ట్రో పబ్‌లో డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు రెయిడ్ చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ ల్లో 20 ఆప్కో షోరూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, మరమగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాదిన వరుస భూకంపాలు

ఉదయం 8.02 గంటల ప్రాంతంలో ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.0 గా నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. సివాన్‌లో 10 కిమీ లోతున భూకంపం కేంద్రం ఉన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా బీహార్ ప్రకృతి వైపరీత్య నిర్వహణ విభాగం అడిషనల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యాయ అమృత్ ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టాలు జరిగినట్టు ఇంతవరకు సమాచారం లేదన్నారు.
దీనిపై ప్రధాని మోడీ స్పందిస్తూ మళ్లీ ఢిల్లీలో ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రతా చర్యలు పాటించాలని కోరారు. భూ విజ్ఞాన శాఖ మంత్రి జితేంద్రసింగ్ వేదికగా ప్రజలను అప్రమత్తం చేశారు. జాగ్రత్తలు పాటిస్తూ సంసిద్ధంగా ఉండాలని కోరారు. ఎప్పటికప్పుడు వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. ఢిల్లీ పోలీసులు ఎమర్జెన్సీకి 112 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని ఎక్స్ పోస్టు ద్వారా ప్రజలకు తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో..

భరోసా కార్డు బాకీ, 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి స్కూటీ బాకీ, ప్రతి టీచర్లుసహా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి 4 డీఏలు బాకీ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రెండో పీఆర్సీ బాకీ, ప్రతి విద్యార్థికి, కాలేజీ యాజమాన్యానికి ఫీజు రీయంబర్స్ మెంట్ బాకీ, ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఓల్డ్ పెన్షన్ స్కీం బాకీ. జీపీఎఫ్ లో దాచుకున్న డబ్బులు కూడా బాకీ, మేధావులారా. బాకీల సర్కార్ ను బండకేసి బాదండని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత తెలంగాణలో అధికారంలోకి వచ్చేదాకా ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీదే. బీఆర్ఎస్ పనైపోయింది అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేక పోయింది. కాంగ్రెస్ తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది. క్రైస్తవుల్లో చాలా మంది ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను మోసం చేస్తున్నారు. బీసీల్లో ముస్లింలను చేర్చి బీసీలను మోసం చేస్తున్నారు. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదు? ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా. ఇప్పటికైనా స్పందించండి. మేధావులారా కాంగ్రెస్ ను ఓడించండి బీజేపీని గెలిపించండని అన్నారు.

## ఏపీ నీటి తరలింపును అడ్డుకోవాలి

చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణా జలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిర్ణీత కోటా కంటే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. టెలీమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. టెలీమెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలీమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాని ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని అధికారులను ఆదేశించారు.

## విడుదలకు అంతా సిద్ధం


మంది అభ్యర్థులు రిజిస్టర్ అయ్యారు. వీరిలో 2,50,000 మంది కంటే ఎక్కువ మంది పరీక్ష రాశారు. 33 జిల్లాల్లో 1,368 పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో రెండు రోజుల పాటు పరీక్షలు నిర్వహించింది టీజీపీఎస్సీ. రెండు రోజుల పాటు నాలుగు పేపర్లు రాశారు అభ్యర్థులు. ఒక్కో పేపర్ 150 మార్కులు కలిగి ఉంది. 150 క్వశ్చన్స్ కూడా ఆబ్జెక్టివ్ టైపే. జనరల్ అభ్యర్థుల కటాఫ్ మార్కులు 130 నుంచి 145 మధ్య ఉండొచ్చని ఓ అంచనా. ఓబీసీ అభ్యర్థుల కటాఫ్ 120135 మార్కుల మధ్య ఉంటుందని లెక్కలు వేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల కటాఫ్ 110-120 మార్కులు ఉండొచ్చని అంటున్నారు. దివ్యాంగుల కోటా అభ్యర్థులు 100-110 మార్క్స్ వరకు ఉంటుందని చర్చ జరుగుతోంది.

**గ్రూప్ 2 రిజల్ట్స్ వస్తే ఎలా చూసుకోవాలి**

గ్రూప్ 2 ఫలితాలను టీజీపీఎస్సీ తన వెబ్‌సైట్‌లోనే పెడుతుంది. ముందు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారిక వెబ్‌సైట్ www.tspsc.gov.in ను సందర్శించాలి. తర్వాత అందులో హోమ్‌పేజ్‌లో ఉండే రిజల్ట్స్ విభాగంపై వెళ్లాలి. అందులో టీజీపీఎస్సీ గ్రూప్ II 2025 ఫలితాలు అని ఉంటుంది దానిపై క్లిక్ చేయాలి. అప్పుడు మీ రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేయాలి. అన్నీ కరెక్ట్‌గా టైప్ చేసిన తర్వాత సబ్‌మిట్ బటన్ ప్రెస్ చేయాలి. ఈ ఫలితాలు వచ్చిన తర్వాత అభ్యర్థులను తర్వాత దశకు ఎంపిక చేస్తారు. కొన్ని ఉద్యోగాలకు ఇంటర్వ్యూ ఉంటుంది. ఇంటర్వ్యూ లేని ఉద్యోగాలకు ఎంపికైన వారికి సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఉంటుంది. ఏ క్షణమైన గ్రూప్ 2 ఫలితాలు విడుదల కానున్నాయి. అందుకే తరచూ టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌ను చెక్ చేస్తూ ఉండండి.

# భవిష్యత్తులో టెక్నాలజీని శాసించనున్న ఏఐ

ఇప్పుడు ప్రపంచమంతా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్.. ఏఐ వైపే చూస్తోంది. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోన్న ఏఐ.. భవిష్యత్తులో టెక్నాలజీని పూర్తిస్థాయిలో శాసిస్తుందని.. ఫ్యూచర్ అంతా ఏఐదే అని చాలామంది భావిస్తున్నారు. ఐటీ సంస్థల నుంచి వీధి చివరన వ్యాపారుల వరకు, పెద్దపెద్ద గణిత సమస్యలకు పరిష్కారాల నుంచి చిన్నచిన్న చిలిపి జోక్స్ వరకు అంతా.. ఏఐ సాయాన్ని పొందుతున్నారు. అయితే.. ఆశ్చర్యకరంగా అంతర్జాతీయంగా మిగతా దేశాలతో పోల్చితే.. ఏఐ వినియోగం భారత్ లో చాలా ఎక్కువగా ఉన్నట్లు నివేదికల తెలుపుతున్నాయి. ఎంతగా అంటే.. అంతర్జాతీయంగా సగటున వంద మంది ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగంపై ప్రాథమిక అవగాహన ఉంటే.. భారత్ లో ఏకంగా 65 శాతం మందికి ఏఐ వినియోగం గురించి అవగాహన ఉన్నట్లు తెలిపింది. ఇంటర్నేషన్ టెక్ దిగ్గజాలతో పాటు దేశీయ్ టెక్నాలజీ సంస్థలకు ఇప్పుడు ఈ విషయమే ఆశ్చర్యపరుస్తోంది. అందుకే.. అంతర్జాతీయ సంస్థలు భారత్ లో పెట్టుబడులకు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఏపీ సీఎం చంద్రబాబు లాంటి వాళ్లు కూడా భవిష్యత్తు ఏఐదే అని పదే పదే చెబుతున్నారు.





భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది. ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10శాతానికి చేరొచ్చన్నది నిపుణుల అంచనా. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని పలువురు లెక్కలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే భారత్ ఏఐ హబ్ కావడానికి అవసరమైన ప్రయత్నాలు వేగంగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. భారత్ కూడా ఏఐ రీసెర్చ్, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టెనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్సలెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుంది. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ వస్తుందని రీసెంట్‌గా ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్స్ట్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్ అని చెప్పొచ్చు. చాట్‌జీపీటీ, డీప్‌సీక్ మోడల్స్ తరహాలో ఇది పనిచేస్తుంది. ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. సమీప భవిష్యత్తులో ఇది 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జీపీయూలు, చాట్‌జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీని సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి నాలుగు నుంచి పది నెలలు పట్టొచ్చని తెలుస్తోంది. మరోవైపు 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయం వస్తుందనే అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జీపీటీ .. అమెరికా అధిపత్యానికి గండికొట్టింది. ఏఐ రేసులో తాము కూడా ముందున్నామని సంకేతాలు ఇచ్చింది.

> **ఈ సర్వేలో తాము ఏఐ సాంకేతికతను తరచుగా వినియోగిస్తున్నట్లుగా తెలిపిన అంతర్జాతయ సగటు 31 శాతం, కాగా.. భారత్‌లో ఇది 65 శాతంగా తేలింది. ఈ సర్వేను 2024 జూలై 19 నుంచి ఆగష్టు 09 మధ్యలో నిర్వహించినట్లు సర్వే సంస్థ తెలపగా.. అంతకు క్రితం ఏడాది అయిన 2023తో పోల్చితే ఈ పెరుగుదల 26 శాతం అధికం అని వెల్లడించింది. అయితే.. దేశంలోని మిలీనియల్స్ అంటే 2544 ఏళ్ల మధ్యనున్న వారు ఈ ట్రెండ్ లో ముందంటలో ఉన్నారని తేలింది. అలాగే.. మొత్తం ఇంటర్నెన్ వినియోగిస్తున్న మిలీనియల్స్ లో 84 శాతం మంది ఏఐ టెక్నాలజీని ఏదో ఓ సందర్భంలో వినియోగిస్తున్నట్లు వెల్లడించారు.**

వివిధ దేశాల్లోని యువత, పెద్దలు ఏఐ వినియోగంలో ఏ స్థాయిల్లో ఉన్నారో తెలుసుకునేందుకు గ్లోబల్ ఆన్ లైన్ సేఫ్టీ సర్వే సంస్థ ఓ అధ్యయనాన్ని నిర్వహించింది. ఇందులో.. ఇంటర్నెట్ యూసేజ్ అధికంగా ఉన్న 15 ప్రధాన దేశాల్లో ఈ సర్వే నిర్వహించగా.. ఈ ఆశ్చర్యకర ఫలితాలు వెలువడ్డాయి. అన్ని వయసుల వారిని ఇందులో భాగస్వామ్యం కల్పించగా, అనేక అంశాలల్లో విభిన్న ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. ఇందులో.. అన్ని దేశాల నుంచి దాదాపు 15,000 మంది టీనేజర్లు, పెద్దల అభిప్రాయాలను క్రోడీకరించినట్లు వెల్లడించారు. ఈ సర్వేలో తాము ఏఐ సాంకేతికతను తరచుగా వినియోగిస్తున్నట్లుగా తెలిపిన అంతర్జాతయ సగటు 31 శాతం, కాగా.. భారత్‌లో ఇది 65 శాతంగా తేలింది. ఈ సర్వేను 2024 జూలై 19 నుంచి ఆగష్టు 09 మధ్యలో నిర్వహించినట్లు సర్వే సంస్థ తెలపగా.. అంతకు క్రితం ఏడాది అయిన 2023తో పోల్చితే ఈ పెరుగుదల 26 శాతం అధికం అని వెల్లడించింది. అయితే.. దేశంలోని మిలీనియల్స్ అంటే 2544 ఏళ్ల మధ్యనున్న వారు ఈ ట్రెండ్ లో ముందంటలో ఉన్నారని తేలింది. అలాగే.. మొత్తం ఇంటర్నెన్ వినియోగిస్తున్న మిలీనియల్స్ లో 84 శాతం మంది ఏఐ టెక్నాలజీని ఏదో ఓ సందర్భంలో వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. ఏఐ ద్వారా ఎలాంటి విషయాలు తెలుసుకుంటున్నారు అనే ప్రశ్నకు.. ఇండియన్లు ఎక్కువగా అనువాదాలు చేసేందుకు వినియోగిస్తున్నట్లు తెలిసింది. అలాగే.. ప్రశ్నలకు సమాధానాలు, పనిని సులువుగా చేసేందుకు సలహాలు, సూచనలు అడుగుతున్నట్లు తెలిసింది. దాంతో పాటే.. విద్యార్థులకు చదువులో సాయం చేయడానికి కూడా ఏఐ టెక్నాలజీ సాయాన్ని తీసుకుంటున్నట్లుగా తేలింది. అయితే.. ఓ వైపు మంచి చేస్తూనే, మరోవైపు ఏదైనా చెడు జరుగుతుందనే ఆందోళనలు సైతం భారతీయుల్లో ఉన్నాయని తెలుపుతోంది.. ఈ సర్వే. ఆన్‌లైన్‌లో దుర్వినియోగం, డీప్‌ఫేక్, స్కామ్‌లపై ఆందోళనపై తల్లిదండ్రుల్లో అనేక అనుమానాలు, ఆందోళనలు ఉన్నాయని తెలిపింది. వివిధ రకాలుగా, అనేక పద్ధతుల్లో.. సైబర్ కేటుగాళ్లు అమాయకుల్ని దోచుకుంటుండగా, వారిలో మైనర్లు మాత్రమే కాదు పెద్దవాళ్లు, మధ్య వయస్కులు ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విషయాన్నే అనేక మంది సర్వే సమయంలో వెలిబుచ్చినట్లుగా చెబుతున్నారు.

# విద్వేషం.. విధ్వంసం మా విధానం కాదు



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 17**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి సీతక్క. రాహుల్ గాంధీ మతం గురించి మాట్లాడడంపై రుసరుసలాడారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే తమ నేత రాహుల్‌గాంధీ అభిమతమన్నారు మంత్రి సీతక్క. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని చూస్తున్నారన్నారు. ఈ క్రమంలో కుల గణన కోసం అగ్రనేత డిమాండ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు.
దేశవ్యాప్తంగా బీసీ కులగలన కోసం రాహుల్ పట్టుబడుతున్నారని గుర్తు చేశారు సీతక్క. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు బీజేపీ నేతలు ఈ విధంగా టార్గెట్ చేస్తున్నారని దుయ్యబట్టారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ, విజన్ ఉన్న నాయకుడిగా వర్ణించారు. మూడు దశాబ్దాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పని చేస్తున్న విషయం మీకు తెలీదా అంటూ ప్రశ్నలు రైజ్ చేశారు. గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ కించపరిచే విధానం మంచిది కాదన్నారు మంత్రి. విద్వేషం, విధ్వంసమే బీజేపీ విధానమన్నారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం ఆయన పని చేస్తున్నారని గుర్తు చేశారు. బీజేపీ విధ్వంస రాజకీయాలు కావాలో, కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ గాంధీ మతంపై బీజేపీ చర్చ చేస్తున్న విషయం నిజం కాదా అంటూ మండిపడ్డారు.
పదేళ్లుగా పేదల సంక్షేమం కోసం బీజేపీ ఏం చేసిందని సూటిగా విమర్శలు గుప్పించారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం ఆ పార్టీ నేతల నైజమన్నారు. పదవుల కోసం పాకులాడే మనిషి రాహుల్ కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమ సమాజ లక్ష్యం కోసం పోరాటం చేస్తున్నారని వివరించారు. అదానీ ఆస్తుల పెంపకం కోసం రాహుల్ గాంధీ పని చేయటం లేదని సెటైర్లు వేశారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ ప్రధాన లక్ష్యమన్నారు. విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు దారి తీస్తుందని చెప్పుకొచ్చారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సంస్కరణలే ఇవాళ దేశాన్ని నిలబెడుతున్నాయని మనసులోని మాట బయటపెట్టారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్, ఇలాంటి ప్రసంగాలు చేయడం ముమ్మాటికీ రాజ్యాంగాన్ని అవమానించడమేనన్నారు మంత్రి సీతక్క.




# రేషన్ కార్డుల జారీపై కీలక అప్ డేట్..

■ త్వరలోనే ఆ జిల్లాలలో కార్డుల పంపిణీ

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 17 :**

తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి. ఏ పథకం వర్తించాలన్నా.. రేషన్ కార్డు తప్పనిసరి. అంతటి ప్రాధాన్యత గల రేషన్ కార్డుల జారీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సోమవారం సంబంధిత అధికారులతో సమావేశమైన సీఎం కీలక ఆదేశాలిచ్చారు. సీఎం ఇచ్చిన ఆదేశాలతో రేషన్ కార్డుల మంజూరుపై ఉన్న అపోహలకు ఫుల్ స్టాప్ పడిందని చెప్పవచ్చు. ఇంతకు సీఎం ఇచ్చిన ప్రకటన ఏమిటో తెలుసుకుందాం. ఏదైనా పథకం వర్తించాలన్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లబ్ది పొందలన్నా రేషన్ కార్డు ప్రామాణికం. అంతేకాదు ప్రతినెలా ప్రభుత్వం అందజేసే రేషన్ అందుకోవాలన్నా రేషన్ కార్డు ఉండాల్సిందే. సామాన్య కుటుంబాలకు రేషమ కార్డు ఒక భరోసా అనే చెప్పవచ్చు. ఇంతటి ప్రాధాన్యత గల రేషన్ కార్డు లేకుండా ఎన్నో కుటుంబాలు ప్రభుత్వ ప్రకటన కోసం మొన్నటి వరకు ఎదురుచూశాయి. ఎట్టకేలకు సీఎం రేవంత్ సర్కార్ నూతన రేషన్ కార్డుల జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే అధికారులు అర్హుల జాబితాను కూడా సిద్ధం చేశారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించిన అధికారులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలోనే నూతన రేషన్ కార్డులు అందించేందుకు సిద్ధమయ్యారు. కాగా ఇటీవల రెవిన్యూ అధికారుల చుట్టూ దరఖాస్తుదారులు ప్రదక్షిణలు చేస్తుండగా, వాటిని అరికట్టేందుకు మీసేవా కేంద్రాల ద్వారా సైతం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది. అంతేకాదు పాత రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులకు సైతం ప్రభుత్వం అనుమతినిచ్చింది. రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేదనే ఒక్క కారణంతో పథకాల లబ్ధికి దూరమవుతూ వచ్చారు. ప్రభుత్వం రేషన్ కార్డుల జారీకి పచ్చజెండా ఊపడంతో అర్హులందరూ కోటి ఆశలతో దరఖాస్తులు సమర్పించారు. ఇంతలోనే ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాగా, కార్డుల జారీపై ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.
ఇలాంటి సమయంలోనే రేషన్ కార్డుల జారీపై దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి.. సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డుల పంపిణీలో పారదర్శకత పాటించాలని, అర్హులకు తప్పక కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అలాగే కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయకుండా అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని కూడా సీఎం ఆదేశించారు. అలాగే కొత్త కార్డుల జారీకి సంబంధించి పలు డిజైన్లను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం ఇచ్చిన ప్రకటనతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాలలో త్వరలో నూతన రేషన్ కార్డుల పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. కోడ్ ముగిసిన అనంతరం నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో పంపిణీ చేస్తారు. మొత్తం మీద తెలంగాణ ప్రజలకు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నూతన రేషన్ కార్డుల జారీపై ఉన్న అనుమానాలకు సీఎం ప్రకటన చెక్ పెట్టినట్లుగా చెప్పవచ్చు. కొత్త కార్డుల డిజైన్ పూర్తి కాగానే, అధికారులు అర్హులకు కార్డులను అందించనున్నారు.

# ఘనంగా కెసిర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్-రాగిడి
- ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్

**జయభేరి, ఉప్పల్ :**



తెలంగాణ జాతిపిత, స్వరాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బంగారు తెలంగాణ నిర్మాత రైతు బాంధవుడు సకల జనుల హితుడు కల్వకుంట్ల చంద్రశేకర్ రావు (కెసిఆర్) పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ అద్వర్యంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి కేసీఆర్ బర్త్ డే సందర్భంగా చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేదికు ముఖ్య అతిధులుగా బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి విచ్చేసి స్థానిక పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి కెసిఆర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ చౌరస్తాలో మొక్కలు నాటి నిరుపేదలకు పండ్ల పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నెర్ధం భాస్కర్ గౌడ్, చిల్కానగర్ డివిజన్ సీనియర్ నాయకులు జల్లి మోహన్, పల్లె నర్సింగ్ రావు, గుడి మధుసూదన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, విబి నర్సింహా, మాస శేఖర్, అకిటి బల్ రెడ్డి, ఎడ్ల పరమేష్, కొంపల్లి రాజ్ కుమార్, మాటేటి కైలాసం, సకినాల ప్రసాద్ నేత, శనిగరం తిరుమలేష్, నిమ్మనగోటి యాదగిరి, పోచయ్య, కొండ్ర రాములు, దాసరి సిద్దయ్య, సదానంద్ చారి, బలరాం, అంజనేయులు, మాయ ప్రవీణ్, కల్వల సంతోష్ ముదిరాజ్, ఉపేందర్, మేకల జీవన్, కిరణ్, కోలాని సంతోష్ రెడ్డి, సీత, రాజు యాదవ్, సతీష్, బొబ్బాల నవీన్ రెడ్డి, పొట్ట వినోద్, పొట్టోలు రాజు, యాసరేని నరేష్, కట్ట వీరా రెడ్డి, శ్యామ్, నబీ, కల్వల సురేష్ ముదిరాజ్, కన్నా, మున్నా, ఉద్యమకారులు, యువజన నాయకులు, ప్యాసింజర్ ఆటో యూనియన్ కార్యవర్గం నాయకులు తదితరులు పాలొన్నారు.



## మూడుచింతలపల్లి నూతన ఎంపిడివోగా గీతారెడ్డి

- నూతన ఎంపిడివోకు ఘన స్వాగతం పలికిన కార్యాలయ సిబ్బంది

**జయభేరి, ఫిబ్రవరి 17:**

మూడుచింతలపల్లి నూతన ఎంపిడివో గా ఎల్. గీతారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఘట్ కేసర్ ఎంపిడివో గా విధులు నిర్వర్తించిన గీతారెడ్డి మూడుచింతలపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంతకు ముందు ఘట్ కేసర్ ఎంపిడివో గా విధులు నిర్వర్తించానని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో కలిసి పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తానని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**జయభేరి, మార్కుక్, ఫిబ్రవరి 17 :**

ప్రజలు మళ్లీ సీఎంగా కేసీఆర్ ని కోరుకుంటున్నారని సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, నిరుపేద కుటుంబాలు ముగ్గురికి పదివేల చొప్పున 30 వేల రూపాయలు అందజేసిన కరుణాకర్ రెడ్డి, ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి ఏంబరి మంగమ్మ రామచంద్రం, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాలరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని దశాబ్దాల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కోరికను నెరవేర్చిన ఘనుడు, ఉద్యమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో సీఎంగా పదవి చేపట్టాలని ఆకాంక్షిస్తూ మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో మర్కుక్ మాజీ సర్పంచ్ భాస్కర్, కర్కపట్ల మాజీ సర్పంచ్ నర్సింలు, భవానందపూర్ మాజీ సర్పంచ్ నాగరాజు, నరసన్నపేట మాజీ సర్పంచ్ మాధవి రాజ్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్, నాయకులు బాపురెడ్డి, నరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి
# కేసీఆర్ జన్మదిన వేడుకలు

- హరితవనాల సృష్టికర్త, ఆకుపచ్చని తెలంగాణ రూపకర్త
- బంగారు తెలంగాణ నిర్మాత,భావితరాల భరోసా
- ప్రజలతో నీరాజనాలు పొందిన తెలంగాణ జాతి పీత మా నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్

**జయభేరి, దేవరకొండ :**



ప్రజలతో నీరాజనాలు పొందిన తెలంగాణ జాతి పీత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ వద్ద తెలంగాణ జాతిపిత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు కేసిఆర్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొన్నారు.కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా దేవరకొండ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాతగా, ప్రజలకు అండగా మా గుండె నీ గుండెల్లో నిండిన ఇల్లు అని ప్రజల గుండెల్లో జనహృదయ నేతగా,రైతులకు రారాజుగా,రైతు బాంధవుడుగా, ఆసరా పింఛన్లతో అలుపెరగని నేతగా, తెలంగాణ రాష్ట్రమంతా నీటితో నింపి ప్రజల గుండెల్లో పొనిగి పొరులుతున నెలతల్లి గుండెలో అపరభగీరథుడిగా, భావి తెలంగాణ నిర్మాతగా, ఆడబిడ్డ కన్నీళ్లను తుడిచి కల్యాణ లక్ష్మీ తో కన్నతల్లితండ్రిగా,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు.ప్రజలతో నీరాజనాలు పొందిన మా తెలంగాణ జాతి పీత మా నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి అని ఆయన కోరారు.అనంతరం గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటడం నాటారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు TVN రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్,బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు పొట్ట మదు,గాజుల రాజేష్,మల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాశిరెడ్డి రవీందర్ రెడ్డి,జనీబాబా,మకాం చంద్రమౌళి (సీఎం) నల్లాగసు సత్యనారాయణ,ఇలియస్ పటేల్, మాజీ ఎంపిటీసీ సైదులు, బాబా,సత్తార్, నజీర్, జమీర్ బాబా, చాట్ల రాములు, గండూరి లక్ష్మణ్,జానీ, పగిడిమర్రి సతీష్, గుండాల వెంకట్, కొర్ర రాజేష్,పిటర్,లింగం, వినోద్, ఉమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.



# బంజారా జాతికి మార్గదర్శి సంత్ సేవాలాల్

- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి
- శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గం ఆదర్శనీయం
- బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 17:**



సోమవారం సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సేవాలల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఉత్సవ నిర్వహణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బొగ్ బండార్ సమర్పించారు.

అంతకుముందు లంబాడి నృత్యం, ఆట పాటలతో సేవాలాల్ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని తెలిపారు. జంతుబలులు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని, ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకు వెళ్తుందనీ అన్నారు. త్యాగధనుడైన శ్రీ సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా విశ్వాసాన్ని పొంది, సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజుగా పేరుగాంచి, దేశ విదేశాలలోని బంజారాలచే నిత్యం భోగ్ బండారాతో పూజించబడుతున్నాడని అన్నారు. బాల్యం నుండే సేవా భావము కలిగి, శాకాహారిగా, బ్రహ్మచారిగా, సంఘసంస్కర్తగా, బంజారాలో సంస్కరణకు ఎన్నో బోధనలతో బంజారాలో మనోధైర్యాన్ని పెంచారని, బంజారా జాతి ఉన్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన యుగ పురుషుడిగా పేరుగాంచారని తెలిపారు. సేవాలాల్ దేవాలయానికి సంగెం మండల కేంద్రంలో భూమిని కేటాయిస్తామని, ఉత్సవాల నిర్వహణకు పరకాల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల 30వేల నిధులు వెచ్చించినదని, బంజారా సోదరులు వీరంతా భూమిని, కష్టాన్ని, ధర్మాన్ని నమ్ముకున్నవారు అని అన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని, గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని, వారి కృషి మరువలేనిది అన్నారు. గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. పండుగ వాతావరణం మధ్య వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టు బడి ఉందన్నారు. గిరిజన తండాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.





## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు

**జయభేరి, సైదాపూర్ :**

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల్ దుద్దెనపల్లి గ్రామంలో సోమవారం రోజున బస్టాండ్ ఏరియాలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా టిఆర్ఎస్ నాయకులు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమరపు రాజయ్య కేక్ కట్ చేస్తూ కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఒక్క పని సజావుగా సాగుతుండేది అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ నాయకులు చాడాదిరెడ్డి, పోతిరెడ్డి హరీష్, మట్టెల రవీందర్, చెప్పాల రవీందర్, పరుషలేని విజయ్, తాటిపల్లి యుగంధర్ రెడ్డి, మైపాల్ సింగ్, తాళ్లపల్లి వేణు, బొల్లి వెంకటేష్, పరకాల నారాయణ, వీరందరూ కేసీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 17:**

హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్ కి నియోజకవర్గ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వారు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ సత్తా చాటుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**జయభేరి, డిండి :**

డిండి మండలం వావిల్ కోల్ (వడ్డెర గూడెం) బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు కెసిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి బీదవారికి పండ్లు పాలు దుప్పట్లు ఇచ్చి సహాయం చేసినాడు కెసిఆర్ తెలంగాణ తెచ్చిన ఘనత కెసిఆర్కే దక్కింది చావు నోట్లో తలపెట్టి కొట్లాడి తెలంగాణ తెచ్చినాడు అని తెలియజేసినారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలం సాయి రెడ్డి గూడెంలో రాత్రి వేలలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బాదేపల్లి పులి రాజు గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకున్నారు.

## నాగరాజు ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, దేవరకొండ :**


పద్మశాలి సంఘం దేవరకొండ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పగిడిమర్రి నాగరాజు ఎన్నికైన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత రాజకీయంగా ఎదగాలని ఆయన అన్నారు. పద్మశాలిలకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరాం నాయక్, వాడిత్య బాలు, బషీర్, జమీర్ బాబా తదితరున్నారు.

ప్రభాత జయభేరి

# తండ్రిని కోల్పోయిన చిన్నారులకు పోస్టల్ డిపాజిట్ లను అందజేత

- ఆపదలో ఉన్న నిరుపేద దళిత కుటుంబానికి ఆపన్నహస్తం
- కెసిఆర్ జన్మదినం సందర్భంగా 72 వేల రూ. పోస్టల్ డిపాజిట్లని అందజేస్తున్న మాజీ ఎఫ్డీసీ, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 17 :



గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత రైతు బండారి రవీందర్ గత పది రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. రవీందర్ కు భార్య అనిత 6సంవత్సరాల లోపు ముగ్గురు కుమార్తెలు స్నేహిత ,6 లౌక్యశ్రీ,4 రిశిక, 2 ఉన్నారు. రెండు నెలల క్రితం రవీందర్ తండ్రి మల్లయ్య సైతం మరణించడంతో ఆ కుటుంబంలో మగదిక్కు లేకుండా పోయింది.దీనావస్థలో ఉన్న ఈ కుటుంబానికి తెలంగాణ సాధకుడు కారణజన్ముడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు సామజిక సేవా కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తండ్రిని కోల్పోయిన ముగ్గురు చిన్నారులకు ఒక్కొక్కరికి 24వేల రూపాయల చొప్పున పోస్టల్ డిపాజిట్ చేసి ఆ బాండ్లను చిన్నారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి , మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ *ప్రతాప్ రెడ్డి , గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక త్యాగలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు, ఆకలి చావులు ఉండకూడదని, వ్యవసాయాన్ని పండగగా మార్చాలని పదేళ్ళు కెసిఆర్ తీవ్రంగా కృషి చేసి రైతుకు అండగా నిలిచాడని, కానీ నేటి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో ఈ సంవత్సర కాలంలో గణనీయంగా రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అన్నారు. ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఫెయిల్ అవుతుందని రాబోయే రోజుల్లో తిరిగి మళ్ళీ కెసిఆర్ నిర్లక్ష్యానికి గురవుతున్న అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపే విధంగా ఆయనకు భగవంతుడు అన్ని రకాల శక్తిని, ఆయురారోగ్యాలను ప్రసాధించాలని కోరారు.కెసిఆర్ జన్మదినం సందర్భంగా పుట్టెడు దుఃఖంలో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలిచి సహృదయంతో ఆదుకున్న కెసిఆర్ గారికి, మాదాసు శ్రీనివాస్ గారికి రవీందర్ భార్య అనిత, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జఖి, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, సినియర్ నాయకులు, ఊడెం కృష్ణా రెడ్డి, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కృష్ణా గౌడ్, మద్ది రాజిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రావు, గొడుగు స్వామి, రమేష్ గౌడ్, రఘుపతి రెడ్డి, విష్ణు రెడ్డి, రమేశ్, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ కో అప్షన్లు, pacs డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## గండి చెరువులో గల్లంతు అయిన వారిలో ఒకరి మృతదేహం లభ్యం



- మరొకరి కోసం గాలింపు

జయభేరి, ఫిబ్రవరి 17:

పొన్నాల గ్రామంలోని చిత్తారమ్మ గండి చెరువులో ఆదివారం గల్లంతైన పాలసంతుల బాలు, అలలికంటి సందీప్ సాగర్ ల ఆచూకీ కోసం శామీర్ పేట పోలీసులు మరియు ఫైర్ సిబ్బంది గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చేపట్టారు. కాగా సోమవారం ఉదయం 7.15 ప్రాంతంలో సందీప్ సాగర్ మృతదేహం లభ్యం అవగా బాలు కోసం మరింత గాలింపు చేపట్టారు. కాగా సందీప్ సాగర్ మృతదేహన్ని పోలీసులు పోస్ట్ మార్టం ఆనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## శిథిలావస్థలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

- సురక్షిత ప్రాంతానికి తరలించి కాలువ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు విన్నపం



జయభేరి, పరవాడ :

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పిబోనంగి గ్రామ పంచాయితీ శివారు వి ఎల్ ఎన్ పురం గ్రామంలో జాజుల వాని పాలెం నుండి కలపాకకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా రహదారి ఆనుకొని ఈ ప్రమాదకర ట్రాన్స్ఫార్మర్ పక్కన నుండి కాలవ నిర్మాణం చేపట్టడంతో రహదారిపై ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నిత్యం రద్దీగా ఉండే రహదారిపై పడిపోతుందని భయంతో భయాందోళలో వాహన చోదకులు గ్రామ ప్రజలు ఉన్నారు. ట్రాన్స్ఫార్మర్ ను సురక్షిత ప్రాంతానికి తరలించాలని గ్రామ ప్రజలు ఆందోళన చేపట్టారు. ఈ విషయంపై ఉప సర్పంచ్ గొంతిన రాము ఇటీవల జరిగిన జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు ఈ సమస్య లేవనెత్తారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యను వీలైనంత తొందరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్యపై విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను సురక్షత ప్రాంతానికి తరలించి కాలువ నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## టొరంటో ఫార్మా పరిశ్రమ ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి



జయభేరి, పరవాడ:

పరవాడ ఫార్మసిటీలో టొరంటో ఫార్మా పరిశ్రమలో ఆదివారం జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు సోమవారం అనకాపల్లి ఆర్డీవో పరిపాలన అధికారి సుధాకర్ కి వినతి పత్రం అందజేసారు. సక్రమమైన మాస్కులు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వలన ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు పి రామకృష్ణ, జే బసవేశ్వర రావు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. భద్రత పాటించకపోవడం వలన ఘటన చోటు చేసుకున్నట్టు తోటి కార్మికులు తెలియజేస్తున్నారని క్షణక్షణం భయాందోళనలో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని ఈ పరిశ్రమంలో భద్రత ఆడిట్ నిర్వహించి కార్మికుల రక్షణ భద్రతా సంక్షేమం గురించి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఈ లేఖలో కోరారు. వీరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, కంటి చూపు మందగించే ప్రమాదం ఉందని యాజమాన్యం నాణ్యమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈ లేఖలో తెలియజేశారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 17 :

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని సోమవారం గౌరారంలోని అంగన్వాడి, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో బిఆర్ఎస్ నేతలు విద్యార్థులకు పండ్లు, స్టడీ మెటీరియల్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కనకరాజు గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బాల్రెడ్డి, నేతలు కొండల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సద్దాం, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే చల్లా

- కేసిఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని మొక్క నాటిన ధర్మారెడ్డి


జయభేరి, పరకాల, ఫిబ్రవరి 17:



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని ఆయన నివాసంలో వృక్షారన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు. గడిచిన పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ పాలనలో చాలా నష్టానికి గురైందని అన్నారు. కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని, కేసీఆర్ గారే మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని అన్నిమండల కేంద్రాలలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలని, సాఆద్యమైనంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా...

### అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుకు కట్టుబడిన కాంగ్రెస్ సర్కార్



- 10 ఏండ్ల కెసిఆర్ పాలనలో మిగులు బడ్జెట్ రాష్ట్రం అప్పుల పాలయ్యింది
- పథకాలపై ప్రజలను చైతన్యం చేస్తూ స్థానిక సమరంలో పార్టీ శ్రేణులు సత్తా చాటాలి
- రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధేశ్వర్

జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 17 :

రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సిద్దేశ్వర్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాచారం వద్ద మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని పదేళ్ల పాలనలో కేసీఆర్ అప్పుల పాలు చేయగా, ఆ పాపానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెల రూ ఆరున్నర వేల కోట్లు వడ్డీగా చెల్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దూరదృష్టితో వ్యవహరిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్ది సాహసోపేత, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పంట రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200ల యూనిట్ల లోపు విద్యుత్ సరఫరా, రూ 500 కే వంట గ్యాస్ పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తుండగా, రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను కార్యకర్తలు ప్రజలకు వివరిస్తూ కేసీఆర్ చేసిన అవినీతి, అక్రమాలపై చైతన్యం చేయాలని స్పష్టం చేశారు. అంతేగాకుండా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గజ్వేల్ పరిధిలోని 9 మండలాలు, 2 మున్సిపాలిటీలను కాంగ్రెస్ గెలిచేలా ఇప్పటినుండే ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా కిందిస్థాయి నుండి వచ్చిన మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో కాంగ్రెస్ పటిష్ట దశకు చేరుకోనుండగా, ఏ సమస్య తలెత్తినా నేరుగా ఆమె దృష్టికి తేవచ్చని సూచించారు. గ్రామాల్లో గాంధీభవన్ రాజకీయాలు కాకుండా పార్టీ నేతలు గ్రామాల్లోనే ఉంటూ ప్రజలతో మమేకమై పనిచేయాలని, తద్వారా ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలు గ్రామాల్లోని రచ్చబండ వద్ద చర్చించవచ్చని అన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని, స్థానిక ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల భర్తీలో అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపీపీ మోహన్, ఆయా మండలాల బాధ్యులు సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిష్టా గౌడ్, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..!



- టీపీసీసీ అధికార ప్రతినిధి, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ శ్రీకాంత్ రావు..

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 17 :

ఉద్యోగాల క్యాలెండర్ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ బండారు శ్రీకాంత్ రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన కరీంనగర్ మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుతో కల్సి ప్రజారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో నిరుద్యోగ విద్యార్థి యువకులకు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ముందస్తు జాబ్ క్యాలెండర్ ప్రకటించడం జరిగిందని, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయించడం జరిగిందని తెలిపారు. కావున ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి ప్రచార సభలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యేలు విజయ రమణా రావు, మఖాన్ సింగ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ కార్యదర్శులు నాయిని యాదగిరి, గోపాలరావు అడ్వకేట్, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు



జయభేరి, లక్నో, ఫిబ్రవరి 17 :

ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పుణ్యస్నానాలు చేశారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం.

జయభేరి
సినిమా
05
18-02-2025
మంగళవారం
jayabheridaily.com



# మాస్ కోసం క్లాస్ ఆడియన్స్ ని నాని పక్కన పెడుతున్నారా

ఇదిగో.. నాని అంటే మన ఆడియన్స్‌కు ఇలాగే కూల్‌గా పక్కింటి అబ్బాయిగా కనిపిస్తుంటారు. ఏమండోయ్ నానిగారూ అంటే.. ఆ అంటూ పలికేంత దగ్గరగా ఉంటాయి ఆయన పాత్రలు. కానీ మెల్లగా మాస్ వైపు టర్న్ అవుతూ.. ఫ్యామిలీ ఆడియన్స్‌కు దూరంగా వెళ్తున్నారు న్యాచురల్ స్టార్. ఈయన సినిమాల్లో రానురాను వయోలెన్స్ మరీ ఎక్కువైపోతుంది. కెరీర్ మొదట్నుంచి అప్పుడప్పుడూ మాస్ సినిమాలు చేస్తున్నా.. నాని ఫోకస్ అంతా క్లాస్‌పైనే ఉండేది. కానీ దసరా తర్వాత రూట్ మార్చారు నాని. హాయ్ నాన్నతో ఓసారి అలా క్లాస్ టచ్ ఇచ్చినా.. సరిపోదా శనివారంతో మళ్లీ యాక్షన్ బాటే పట్టారు. ఇక ఇప్పుడు సెట్స్‌పై ఉన్న సినిమాలు చూస్తుంటే.. పాత నాని కనిపించడం కష్టమే అనిపిస్తుంది. హిట్ 3, ప్యారడైజ్ సినిమాల్లో వయోలెన్స్ నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతుంది. పిల్లలకు నో ఎంట్రీ అని తేల్చేసారు నాని. వీటివల్ల మార్కెట్ పెరుగుతుందేమో కానీ.. కెరీర్‌కు అండగా నిలిచిన ఫ్యామిలీ ఆడియన్స్‌కు నాని దూరం అవుతున్నారేమో అనే చర్చ మొదలైందిప్పుడు. మరి చూడాలిక.. నాని ధైర్యమేంటో..? ఆయనేం చేయబోతున్నారో..?

# పవన్ మనసు మారిందా.. OG ముందే వస్తున్నాడా..?



పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో గెలిచేవరకు ఓ టెన్షన్.. గెలిచిన తర్వాత అభిమానులకు మరో టెన్షన్ పట్టుకుంది. ఇప్పుడు ఆయనున్న బిజీకి సినిమాలు చేయడం కష్టమే. అందుకే ఆ ఒప్పుకున్న రెండు సినిమాలైతే చేయండి సామీ అంటున్నారు. స్పెషల్‌గా ఓజీ పూర్తి చేయాలంటున్నారు. అందుకే మేకర్స్ అప్‌డేట్ ఇచ్చినా ఇవ్వకపోయినా.. సోషల్ మీడియా మాత్రం ఓజీతో మోత మోగుతూనే ఉంటుంది. ఎన్టీఆర్ ట్రస్ట్ కోసం తాజాగా థమన్ మ్యూజికల్ కాన్సర్ట్ చేసారు. దానికి డిప్యూటీ సిఎం హోదాలో పవన్ కళ్యాణ్ కూడా హాజరయ్యారు. కానీ అక్కడ ఫ్యాన్స్ మాత్రం ఆయన్ని ఉప ముఖ్యమంత్రి కంటే ఎక్కువగా.. పవర్ స్టార్‌లా ట్రీట్ చేసారు. ఓజీ ఓజీ అంటూ తమ కేకలతో ఈవెంట్‌ను మోత మోగించారు. దాంతో తమన్ కూడా ఓజీ పాటే పాడక తప్పలేదు. ఈ ఈవెంట్ తర్వాత మరోసారి నేషనల్ వైడ్ ట్రెండ్ అవుతుంది ఓజీ. పైగా పవన్ కళ్యాణ్ డేట్స్ ఇచ్చారనే వార్తలొస్తున్నాయి. అన్నీ కుదిరితే అక్టోబర్‌లో ఓజీ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు దర్శక నిర్మాతలు. పవన్ ఎప్పుడొచ్చినా.. స్క్రిప్ట్ సిద్ధమే అంటున్నారు దర్శకుడు సుజీత్. హరిహర వీరమల్లు సైతం చివరిదశకు వచ్చేసింది. ఓజీపై ఉన్న అంచనాలు చూస్తుంటే.. అది ఎప్పుడు విడుదలైన బాక్సాఫీస్ దగ్గర రికార్డుల కుంభవృష్టి ఖాయంగా కనిపిస్తుంది. పవన్ కాస్త కాన్సన్ట్రేట్ చేసి ఆ మిగిలిన షూట్ పూర్తి చేస్తే చాలు.. మిగిలింది చూసుకోడానికి మేం ఉన్నామంటున్నారు ఫ్యాన్స్. మరి ఈసారైనా అభిమానుల కోరికను పవన్ మన్నిస్తారో లేదో చూడాలి.



# సూర్య సినిమాలో ఛాన్స్ ?

'మిస్టర్ బచ్చన్'తో తెలుగు ప్రేక్షకులను పలకరించిన బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే. ప్రస్తుతం రామ్ పోతినేనితో 'రాపో 22' (వర్కింగ్ టైటిల్), దుల్కర్ సల్మాన్‌తో 'కాంత' వంటి వరుస సినిమాలతో దూసుకుపోతున్న ఆమెకు మరో క్రేజీ ఆఫర్ దక్కినట్టు తెలుస్తోంది. 'లక్కీ భాస్కర్' సినిమాతో సూపర్‌హిట్ కొట్టిన దర్శకుడు వెంకీ అట్లూరి తమిళ కథానాయకుడు సూర్యతో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌లోకి కథానాయికగా భాగ్యశ్రీని సంప్రదించగా, దానికి ఆమె పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. మే నుంచి ఈ సినిమాను పట్టాలెక్కించడానికి ప్లాన్ చేస్తున్నారు.

# వయ్యారాల వలపు వల..

క్రేజీ ఫోజులతో సోషల్ మీడియాలో అగ్గిరాజేస్తుంది ఈ హీరోయిన్. మోడ్రన్, ట్రెడిషనల్ లుక్స్ లో ఫోటోలకు ఫోజులిస్తూ నెటిజన్స్ మైండ్ బ్లాంక్ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు లేటేస్ట్ పిక్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. ఇంతకీ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.. ? బుల్లితెరపై బిగ్ బాస్ రియాల్టీ షోతో సూపర్ క్రేజ్ సంపాదించుకుంది హైదరాబాదీ చిన్నది దివి వైద్య. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఈ బ్యూటీకి మంచి ఫాలోయింగ్ ఉంది. మహేష్ బాబు నటించిన మహర్షి సినిమాలో చిన్న పాత్రలో నటించింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ సినిమాలో కీలక పాత్ర పోషించి మరోసారి వెండితెరపై సందడి చేసింది. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసినా దివికి మాత్రం సినిమాల్లో అంతగా ఆఫర్స్ రావడం లేదు. చిన్న సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవలే లంబసింగి సినిమాలో కథానాయికగా మెరిసింది దివి వైద్య. ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తుంది దివి. మోడ్రన్ డ్రెస్సులోనైనా, చీరకట్టులోనైనా ఇంప్రెస్ చేయాలంటే ఈ అమ్మడు తర్వాతే ఎవరైనా అనేట్లుగా మారింది. దివికి ఇన్ స్టాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఎప్పటికప్పుడు క్రేజీ పిక్స్ షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇప్పుడిప్పుడే తెలుగులో దివికి మంచి ఆఫర్స్ వస్తున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు నెట్టింట ఈ బ్యూటీ చాలా యాక్టివ్.





# జల్లికట్టు వేడుకల్లో మంచు మనోజ్.. TDP, జనసేన నేతల ఘన స్వాగతం..!

సినిమాలతో పాటు ఈ మధ్య పలు రాజకీయ వేదికలపై కూడా కనిపిస్తున్నాడు మంచు మనోజ్. ఈయన ఎక్కడికి వచ్చినా.. స్పెషల్ అట్రాక్షన్ అవుతున్నాడు. ఎప్పుడు ఏం మాట్లాడతాడో అంటూ మంచు వారబ్బాయి బాగా ట్రెండ్ అవుతున్నాడు కూడా. తాజాగా ఈయన మరో వేడుకకు వచ్చాడు. తిరుపతిలోని చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన జల్లికట్టు వేడుకలకు మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఆయన్ని చూడ్డానికి చాలా మంది అభిమానులు హాజరయ్యారు. అంతేకాదు ముఖ్య అతిథిగా వచ్చిన మంచు మనోజ్‌కు టిడిపి, జనసేన, ఎన్టీఆర్ అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ పలికారు. టిడిపి, జనసేన, ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో డప్పులతో, బాణసంచాలతో అంగరంగ వైభవంగా మొదలైన ఈ జల్లికట్టు వేడుకలలో పశువులను అందంగా అలంకరిస్తూ ఊరంతా ఊరేగింపుగా జరుపుకుంటారు. ఈ వేడుకలకు హీరో మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరవడంతో.. యూత్ అంతా ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని సెలబ్రేట్ చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవడంపై నటుడు మంచు మనోజ్ సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "బ్రిటీష్ కాలం నుండి 'జల్లికట్టు' పండుగ జరుగుతూనే ఉంది. సంస్కృతి, సాంప్రదాయాలకు గుర్తుగా చేసుకునే ఈ జల్లికట్టు వేడుకలను గత 20 సంవత్సరాలుగా ఈ చంద్రగిరి నియోజకవర్గంలో నిర్వహించడం చాలా గొప్ప విషయం. తమిళనాడు 'జల్లికట్టు'తో పోల్చుకుంటే ఇక్కడ అంత సివియర్‌గా ఉండదు. ఇక్కడ అంతా సాఫ్ట్‌గా ఉంటుంది. పశువుల పండగగా చాలా భక్తితో జరుపుకుంటాం. పశువులపై హింసాత్మకంగా ప్రవర్తించకుండా, ముందుగా ఆలోచించుకుని ఇక్కడ ఈ వేడుకను జరుపుతుంటారు. దీనిని ప్రజలంతా ఎంతో ఆనందకరంగా పార్టీలకు, కులాలకు అతీతంగా జరుపుకుంటారు. పోలీస్ వారు లా అండ్ అర్డర్ విషయంలో చాలా కేరింగ్‌గా ఉన్నారు. దీనిలో పాల్గొనే ఉత్సాహవంతులైన యువకులంతా పోలీసు వారికి సహకరిస్తూ, శాంతి భద్రతలను కాపాడుతూ జల్లికట్టులో పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. తనకు ఇంతమంది వెల్ కమ్ ఇచ్చిన టిడిపి, జనసేన, ఎన్టీఆర్ అభిమానులకు మంచు మనోజ్ ధన్యవాదాలు తెలిపారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com